# ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీ ఎన్నికలు

# ఓటర్ల జాబితా తయారు

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ పంచాయితీలకు ఓటర్ల జాబితా తయారు చేయబడుతూంది.

**1978** జనవరి 1వ తేదీనాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసినవారు ఈ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోడానికి అర్హులు.

**1978** అక్టోబరు 8వ తేదీనుండి నవంబరు 7వ తేదీ లోపల ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వస్తారు

వెంటనే మీ పేరు నమోదు చేసుకోండి.





శుభ వార్త

నాడీప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

డా॥ ఎస్. ఎస్. రావు, M.B.H., R.M.P.

గారిని సంప్రదించండి :

**రావూస్ ప్రొడక్ట్సు & క్లినిక్,**

చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాదు,

హైదరాబాదు-500004 (ప్రీమియర్ కేఫ్ సందులో)

శరీరబలహీనత, పూర్తిగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి సన్నగానుండి ఏమందువలనలావుకాకపోవుట అంగములు వుండవలసిన సైజులోవుండకపోవుట, నరములబలహీనత, మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండెదడ, రక్తప్రసరణ ఎక్కువగావడం లేక తక్కువగావడం, సర్వవిధములగు దగ్గులు, ఉబ్బసం, పొత్తికడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ లివర్ జబ్బులు, కడుపులో గాలిచేరుట స్త్రీల ముట్టు కుట్టునొప్పి, కుసుమవ్యాధి [ఏ రంగైనాసరే] మూత్ర వ్యాధులు మూలశంకు మలవ్యాధులు, స్త్రీలకు గాని. పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేక పోవుట, వీపునొప్పి. నడుమునొప్పి. కీళ్లవ్యాధులు, వాపు, నీరుచేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము దళసరి ఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం, మొదలైన వ్యాధులు దీర్ఘ వ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలం : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు.

పరీక్ష ఫీజు రు. 12/-. చికిత్సకు అదనం.

అక్టోబరు నెల క్యాంపులు : 9,10 తేదీలు :— మద్రాసు : కోమలవిలాస్, 5 గ్రిఫిన్ జోసఫ్ స్ట్రీటు, [జి. టి] — 11,12 తేదీలు:—బెంగుళూరు : మైసూర్ కేఫ్, ఉప్పగొడ రోడ్ —13వ తేది : గుంటకల్ : శ్రీ లాడ్జి — 14వ తేదీ : బళ్ళారి : మీనాక్షిభవన్, బస్సు స్టాండ్ దగ్గర— 15వ తేదీ : కడప : ద్వారకలాడ్జి— 16వ తేది : తిరుపతి : శ్రీనివాసలక్ష్మీలాడ్జి — 17వ తేది: చిత్తూరు : హరిబాబులాడ్జి— 18వతేది : మదనపల్లి : బృందావన్‌లాడ్జి— 19వ తేది : కదిరి : వాసవి లాడ్జి 20వ తేది : అనంతపూర్ : హోటల్ సప్తగిరి— 21వతేది : కర్నూలు : న్యూఉడిపి హోటల్—22వ తేదీ: మహబూబ్‌నగర్ : గణేష్ భవన్—23వ తేదీనుండి హెడ్డాఫీస్.

SWASTIK


యమూర్తి వెళ్లే టైముకి సరిగ్గా స్టూడియో మూసేసి ఎదురు వస్తున్నాడు ఫొటోగ్రాఫర్ పరమేశం. పరమేశం ఫొటోగ్రాఫర్ కమ్ ప్రొప్రయిటర్. ఇంకెవరూ వర్కర్లు లేరతనికి. ఎంతో కష్టపడి పైకొచ్చిన వ్యక్తి.

మూర్తిని తనే నవ్వుతూ పలకరించాడు పరమేశం. "ఇప్పుడొచ్చారేం సార్! రెండయిపోయింది. ఇంకా భోజనం కూడా కాలేదు. చేసి వద్దామని బయలు దేరుతున్నాను! సాయంత్రం రాకూడదూ దయచేసి" అన్నాడు పరమేశం.

"కాదు. చాలా అర్జంటు" అన్నాడు మూర్తి— ముఖంలో దాని అత్యవసరాన్ని ప్రస్ఫుటం చేస్తూ.

అయిష్టంగానే వెనక్కి వచ్చాడు పరమేశం.

"ఫొటో దిగుతారా సార్?"

"కాదు"

ఆశ్చర్యపోయాడు పరమేశం.

ఇదివరకు అంటే షుమారు ఆరునెలల్క్రితం నా ఫొటో ఒకటి తీశావు గుర్తుందా? గడ్డంకింద చెయ్యి పెట్టుకున్న ఫోజులో చాలా అందంగా నీటుగా వచ్చింది.

పరమేశానికి గుర్తు రానట్టుంది.

చేతి వేలుతో తలమీద కొట్టుకుంటూ ఉండిపోయాడు.

"అదే పరమేశం! బస్టు సైజు ఫొటో ఆ ఫోజు రావటానికి నువ్వుచాలా ప్రయత్నించావు కూడా" అన్నాడు మూర్తి.

"అలా అందరికీ చేస్తాంలెండి! అసలు దాన్నిగురించి శ్రమ వేస్టు చేసుకోటం ఎందుకు? నెగెటివ్‌లు చూస్తాను. మీరు కూడా గమనించండి" అంటూ వెతకటం మొదలుపెట్టాడు పరమేశం.

పదినిముషాలు గడిచినా అది దొరకలేదు. విసుగెత్తి పోయింది పరమేశానికి.

"తరవాత చూద్దాంలెండి సార్! అది దేంట్లో ఉందో ఏమో? ఆకలి మండిపోతోంది!" అన్నాడు.

"ఒక్క అయిదు నిముషాలు" అంటూ బలవంత పెట్టాడు మూర్తి.

మళ్ళీ విసుగ్గానే మొదలుపెట్టాడు పరమేశం, ఓ అయిదు నిముషాలయ్యేసరికి


ఆ నెగెటివ్ కనుపించింది. "ఇదుగో! సార్! ఇదేనా?" అంటూ సంతోషంగా అరిచాడు పరమేశం.

"అవును. అదే!" సంతోషం వ్యక్తపరచాడు మూర్తి.

"ఇది సాయంత్రం అయిదింటికల్లా ఓ ఆరు కాపీలు కావాలి" అన్నాడు మూర్తి.

# పరిహారం

వి. వి. ఎస్. బి. కుటుంబరావు



"కాపీ రెండు రూపాయలు చొప్పున పన్నెండు రూపాయలవుతుంది సార్."

"అలాగే! సాయంత్రం ఇచ్చేస్తాను."

"సరేసార్! ఇక వెడదాం పదండి" అంటూ ఇద్దరూ బయటికి రాగానే తాళం వేశాడు పరమేశం.

మూర్తి సంతోషంగా స్కైకిలెక్కి ఇంటికి బయలుదేరాడు.

ఓ పత్రిక వాళ్ళు మూర్తి ఫోటో ప్రచురించి జీవిత వివరాలు వేస్తామన్నారు. దానికోసం ఫోటో కావాలి. ప్రస్తుతం తను తిరుపతి వెళ్ళి గుండు గీయించుకొచ్చాడు. గుండుతో ఫోటో దిగటం అతనికి ఇష్టం లేదు. ఆలోచించగా అతనికి ఇదివరకు తను ఫోటో దిగటం... అది అందంగా రావటం గుర్తొచ్చింది. కాని దాని కాపీలు ప్రస్తుతం తన దగ్గర ఏమీలేవు. అంతా తలా ఒకటి తీసుకుపోయారు. రేపటి లోగా ఫోటోతో ఆ పత్రిక అధిపతి దగ్గరకి వెళ్ళాలి. అందుకనే పరమేశం దగ్గరకి వెళ్ళింది మూర్తి.

ఇంటికి వెళ్ళి భోజనం చేసి, కాసేపు నడుం వాల్చబోయాడు మూర్తి.

"మీకో శుభవార్త!" అంటూ వచ్చింది శ్రీమతి తియ్యగా మాట్లాడుతూ. కాసేపు ఊరించి పమిటకొంగు క్రిందనుంచి ఫోటో తీసి చూపించింది.

"ఎక్కడుంది ఇది?" అంటూ ఎగిరి గంతేశాడు మూర్తి. "బట్టల పెట్టెలో దొరికింది" అంది శ్రీమతి. బహుమతిగా ఆమెకి రెండు ముద్దు లిచ్చాడు మూర్తి.

"ఇంకెందుకు? అనవసరంగా పరమేశానికి పన్నెండు రూపాయలు ఇచ్చుకోటం!" అనుకున్నాడు. ఆ ఫోటో తీసుకుని తన జీవిత వివరాలు– విశేషాలు రాసుకుని సాయంత్రం ఆ పత్రిక యజమాని దగ్గరికి బయలుదేరాడు. దారిలోనే కనుపించాడు పరమేశం.

"కాపీలు రడీచేశాను సార్! రండి తీసుకెడుదురుగాని" అన్నాడు ముఖంనిండా నవ్వు పులుముకుని. పన్నెండు రూపాయలు చేతిలో పడతాయనే సంతోషం అతని కళ్ళలో మెరుస్తోంది.

"పరమేశం! అర్జంటుగా ఒక వ్యక్తితో మాట్లాడాలి. పావుగంటలోవస్తా!" అన్నాడు మూర్తి.

ఆదరా బాదరాగా పత్రికాధిపతి దగ్గరికి చేరేసరికి సాయంత్రం ఆరుగంటలయింది.

"ఇదిగో సార్! నా ఫోటో, నా జీవిత వివరాలు, హాబీలు వగైరాలు. ఇక మీదయ!" అన్నాడు.

జవాబుగా మరో ఫోటో, ఓ అరటావు తెల్లకాగితం మీద రాసిన మాటరు అతని ముందు పడేశాడు ఆయన. ప్రామిస్ చేసిన తన ఫోటోకి బదులుగా ఆ ఫోటో అచ్చవ్వబోతోందని గ్రహించాడు మూర్తి.

"మరి నా ఫోటో!" పాలిపోయిన ముఖంతో అడిగాడు.

"మీకన్నా ప్రముఖవ్యక్తి ఈయన. పైగా మీ ఫోటోకన్నా ముందు ఇది నా చేతికి వచ్చింది" అన్నాడాయన బింకంగా,దర్పంగా.

బిక్కమొఖం వేసుకుని వెనక్కి తిరిగి వచ్చాడు మూర్తి.

అతనికి అప్రయత్నంగా జీవంలేని నవ్వొకటి వచ్చింది. తను మాత్రం చేసిందేమిటి? తన ఫోటో ఇంట్లో దొరికిందని పరమేశాన్ని నిరాశపర్చలేదూ? అన్యాయం చెయ్యలేదూ? దానికిది పరిహారం అంతే!! అనుకున్నాడు.